నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ వేగవంతం చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం పోతన్ పల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ గృహం మంజూరైన సూర్య కళ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కలెక్టర్ భూమి పూజ చేశారు. గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పోతన్ పల్లి లో మొత్తం 129 లబ్దిదారులకు ఇండ్లు మంజూరైనట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సూర్య కళను ఇంటి నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇందిరమ్మ లబ్దిదా రులతో మాట్లాడి అందరికీ ఇండ్లు మంజూరైనవా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘంలో సభ్యులుగా ఉన్నారా అని అడిగారు. మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే మహిళా సంఘం తోడుగా ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చు వస్తుందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రతి ఒక్కరూ బేస్మెంట్, చెత్తు, ప్లాస్టింగ్ కి ఎంత ఖర్చు వస్తుందని అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్కడి నుంచి హమాలీ శివమ్మ ఇంటి దగ్గరికి వచ్చి మీకు బేస్ మెంట్ కావడానికి ఎంత ఖర్చు వచ్చిందని అడిగారు. అధికారులు నిత్యం పరిశీలించి లబ్ధిదారులను ఇండ్లు నిర్మాణం చేసుకునేలా లబ్ధి దారులను ప్రోత్సహించాలని, తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం కట్టే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు బేస్ మెంట్ కొరకు గుర్తించిన 12 మంది నిరు పేద మహిళలకు లక్ష రూ. బ్రిడ్జిలోన్ మంజూరు చేయాలని డీ.ఆర్.డీ. ఓ,ఎల్.డీ.ఎం.లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పై మాసన్ లకు, లబ్ధి దారులకు శిక్షణ గ్రామంలో నిర్వహించాలని గృహ నిర్మాణ పీడీని ఆదేశించారు. లబ్ధిదారులకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ పీడీ వైద్యం భాస్కర్, డీఆర్డీఓ నరసింహులు, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్ ,తహసీల్దార్ సుందర్ రాజ్, ఎంపీడీఓ కరుణ సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అందరి లక్ష్యం ఒక్కటే కావాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- విద్యా నిధికి భారీ విరాళం అందించిన టీఎన్జీవో సంఘం సభ్యులు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

వివిధ రంగాల్లో ప్రజలకు సేవ చేస్తున్న మన అందరి లక్ష్యం ఒక్కటే కావాలని, అది మహబూబ్ నగర్ అభివృద్ధే అయ్యి ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో, మహబూబ్ నగర్ "విద్యా నిధికి" టీఎన్జీవో ఆధ్వర్యంలో రూ. 10 లక్షల భారీ విరాళాన్ని ఎమ్మెల్యే సమక్షంలో టీఎన్జీవో నాయకులు బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది గొప్ప మార్పు అని నేను భావిస్తున్నాను అని, పేద విద్యార్థుల కోసం సమకూర్చే విద్యా నిధి అనే యజ్ఞం లో మీరు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని చెప్పారు. మీరు ఇచ్చే ప్రతి పైసా కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల విద్యకోసం, పాఠశాలలో అవసరమైన వనరులు సమకూర్చడం కోసం, విద్యార్థులకు స్కిల్స్ పెంచడానికి, సంస్కృతిక వారసత్వాన్ని అందించడానికి, సమగ్రమైన అభివృద్ధి కోసం ఈ మహబూబ్ నగర్ విద్యా నిధిని వినియోగిస్తామని స్పష్టం చేశారు. మంచి కనుమరుగు కాలేదని, ఇంకా మనుషుల్లో మంచి దాగుందన్న విషయం సుస్పష్టంగా ఈరోజు నిరూపణ అయిందన్నారు. జిల్లా కలెక్టర్ కూడా ఈ మహబూబ్ నగర్ విద్యా నిధికి చేయూత ఇస్తున్నారని చెప్పారు. విద్యా వైద్య రంగంలో గత పది సంవత్సరాలు మనం చాలా వెనుక పడ్డాం అని, విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, మన రాష్ట్రం దేశం లో 35 వ స్థానంలో ఉందని చెప్పారు. మన మహబూబ్ నగర్ పిల్లలకు మంచి విద్యను అందించి వారికి మంచి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, అందుకే మనం మహబూబ్ నగర్ లో ఉండే ప్రతి ఒక్కరూ తమ సంవత్సర సంపాదన లో కేవలం ఒక్క రోజు సంపాదన మహబూబ్ నగర్ లివిద్యా నిధికిలి విరాళంగా అందించాలని ఉద్యోగులకు, వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు,టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , టీఎన్జీఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, కార్యదర్శి చంద్రా నాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

"ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్" బెట్టింగ్‌లతో యువత భవిష్యత్తుకు ముప్పు : ఎస్పీ డీ.జానకీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్ లో ఉంటే యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, పాల్పడిన ప్రోత్స హించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ జానకి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాధించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మో జులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యు వతకు మరింత చేరువ అవ్వడం. ద్వారా మోసగాళ్ళ మోసపూ రితమైన ప్రకట నలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కై డబ్బు పోగొట్టు కుంటు న్నారని తెలి పారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని అన్నారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవ హరించడం జరుగు తుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెం బర్ 8712659360 సమాచారం అందించాలని సూచించారు. సమా చారం అందించిన వారి పేర్లుగోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆర్థికసాయం



రాజాపూర్ : రాజాపూర్ మండలం నాన్ చెరువు గ్రామపంచాయతీలోని మెత్తగడ్డ తండాకి చెందిన నేనవత్ లక్ష్మణ్ నాయక్ కూతురు ఉమాదేవి వివాహానికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.10,000ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇదిగాని పల్లి మాజీ ఎంపీటీసీ వెంకట నాయక్, రాజాపూర్ మండల్ బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, జగన్ నాయక్, శ్రీను నాయక్, అంబర్యా నాయక్, మహేంద్ర నాయక్, గోవింద నాయక్, లక్ష్మణ్ నాయక్, పాండు నాయక్ ,తండా వాసులు, బీఆర్ఎస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత

నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేదవిద్యార్థులకు సహాయం చేయడం మరువలేనిదని అని ప్రధానోపాధ్యాయురాలు మద్దమ్మ చెప్పారు. బుధవారం మండలంలోని వేముల యూపీఎస్ ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు వేముల గ్రామానికి చెందిన లక్ష్మణ్ తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి సేవాగుణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోషణ పక్షం పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయేందిర బోయి తన ఛాంబర్‌లో బుధవారం పోషణ పక్షం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణ పక్షం ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ అభియాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పోషకాహార లోపం అధిగమించడానికి గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం మాట్లాడుతూ ఈ పోషణ పక్షం ప్రతిపాదిత నేపథ్యాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీ.ఆర్.డీ. ఓ జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ /హన్వాడ/
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ రేట్లు పెంచడాన్ని సీపీఐ(ఎం) ఖండించిందని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సిలిండర్‌తో బండ్ల గేరిలో విన్నుత్నంగా నిరసన తెలిపారు. కేంద్రప్రభుత్వం నిత్యావసర ంగా పేదలు వాడే గ్యాస్ సిలిండర్ ధరను పెంచడం అమా నుషమని సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్ అన్నారు. పేద,మధ్యతరగతి ప్రజల పైన భారం మోప వద్దన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలెండర్ ధరలను తగ్గించి ఆ ఫలితాలు అందించాలి..కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం పంటగ్యాస్ సిలెండర్ పై రూ. 50లు పెంచడం దారుణం అన్నారు. దీంతో ఉజ్వల పథకం లబ్ధిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు, మహాలక్ష్మి స్కీం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని, ఇందుకోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడీ తేవాలని కోరారు. నిత్యావసర సరు కుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరు కులు, వస్తువుల ధరలను విపరీ తంగా పెంచిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతో పాటు, సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిం దన్నారు. కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ, రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 100 కోట్ల భారం లోపల అన్యాయమని ఆరోపించారు. పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) నాయ కులు జీ. రాజ్ కుమార్, జయమ్మ, షాహిదావేగం, శాన్వి, చిత్ర,సువర్ణ, భాగ్య పాల్గొన్నారు.

గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించాలి...



పెంచిన వంట గ్యాస్ రూ 50, పెట్రోల్ డీజిల్ ఎక్సైజ్ సుంకం రూపాయలు 2 పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హన్వాడ మండల కేంద్రంలోని అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించకపోగా ప్రభుత్వమే వంటగ్యాస్ ధరలు పెంచడం దారుణం అన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గిన అనేక రిపోర్టులు చెబుతుంటే మనదేశంలో పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచడం కంపెనీలకు ప్రభుత్వ ఖజానాలు ఆ నింపుకో వడానికి తప్ప మరొకటి కాదని విమర్శించారు. వాటి ధరలు పెరగడం అంటే వ్యవసాయ అనుబంధ ఆహార వస్తువుల ధరలు పెరగడానికి దారితీస్తుందని తెలిపారు. తక్షణమే పెంచిన వంటగ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు ఎం రాములు, బుద్ధిష్టు సొసైటీ నాయకులు బాలకృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు



పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలి..

పెంచిన పెట్రోల్ , డీజిల్ , వంట గ్యాస్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మో హన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై రూ. 50లు పెం చడం దారుణమని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెంచారని, 2014 బీజేపీ అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ రూ.450 రూపాయలు ఉండేదని , ఇప్పుడు వె య్యి రూపాయలకి గ్యాస్ సిలిండర్ పెంచడం చాలా దారుణ మన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ధరలు తగ్గించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రూ.వందకోట్లతో జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధి

- ఏడాదిలోనే ఈ నిధులు తీసుకొస్తా
- అభివృద్ధికోసం ఎవరితోనైనా కొట్లాడుతా
- అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తా
- బీఆర్ఎస్ వార్డుకే ఎక్కువ నిధులిచ్చా
- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవతెలంగాణ - జడ్చర్ల

ఒక ఏడాదిలోపు గా జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులను తీసుకొస్తామని, పార్టీలకు అతీతంగా అన్ని మున్సిపల్ వార్డులను అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. రాజకీయాలు చేయడం కంటే ఎక్కువగా తాను సమస్యల పరిష్కారానికి, సమగ్రాభివృద్ధికే ప్రాధాన్యత నిస్తానని టీయూఎఫ్ఐడీసీ నిధులతో ప్రస్తుతం చేపడుతున్న పనుల్లో ఎక్కువ నిధులను బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిథ్యం వహిస్తున్న వార్డుకే కేటాయించడం దీనికి నిదర్శనమని వివరించారు. తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిసంస్థ (టీయూఎఫ్ఐడీసీ) నిధులతో జడ్చర్ల మున్సిపాలిటీలోని 27 వార్డులలో రూ.7.44 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రూ.7.44 కోట్ల నిదులతో జడ్చర్ల పట్టనంలో 5.70 కి.మీ.ల సీసీ రోడ్లు, 3.50 కి.మీ.ల సీసీ డ్రైన్లు నిర్మించనున్నారని, ఈ పనులు వెంటనే ప్రారంభమౌతాయని చెప్పారు. పట్టణంలోని రోడ్లలో వర్షపు నీళ్లు నిలిచిపోకుండా రూ.14 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణాలను మంజూరు చేయించామని, దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియ మరో15 రోజుల్లో పూర్తవుతుందని, ఆ తర్వాత వీటి నిర్మాణాలకు తాను శంకుస్థాపన చేస్తానని తెలిపారు. పనులు నిధులు మంజూరు కాకుండానే శంకుస్థాపనలు చేయనని, నిధులు మంజూరైన పనులకు మాత్రమే శంకుస్థాపనలు చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన పనుల్లో ఎక్కువగా కాంగ్రెస్ వార్డులకే ప్రాధాన్యత ఇచ్చారని, తమ వార్డులను పట్టించుకోలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు బాధప డుతున్నారని తనతో మున్సిపల్ చైర్ పర్సన్ చెప్పా రని ప్రస్తావించారు. అయితే అలాంటిదేమీ లేదని, సమస్యలను పరిష్కరించడానికి తాను ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ప్రస్తుతం రూ.7.44 కోట్లతో చేపడుతున్న పనులకు సంబంధించిన నిధుల్లో అన్ని వార్డుల కంటే అత్యధికంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిథ్యం వహిస్తున్న 3 వ వార్డుకు రూ.1.14 కోట్లు కేటాయించామని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఒక వార్డుకు కేవలం ఐదు, పది లక్షల రుపాయలు ఇచ్చిన ంతమాత్రాన ఆయా వార్డులు పూర్తిగా అభివృద్ధి చెందవని, ఒక్కో వార్డు అభివృద్ధి కోసం కనీసం కోటి రుపాయలు కావాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మున్సిపాల్టీకి వచ్చిన టీయూఎఫ్ఐడీసీ నిధులు కాకుండా అదనంగా రూ.70 కోట్లు జడ్చర్ల మున్సిపాలిటీకి ఇవ్వాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ విషయంగా ఆర్థిక శాఖామంత్రి భట్టి విక్రమార్కతో కూడా మాట్లాడానని ఈ ఏడాదిలో రూ.70 కోట్లు మున్సిపాలిటీకి వస్తాయని వెల్లడించారు. ఇది కాకుండా ఎల్ఆర్ఎస్ స్కీమ్ కు సంబంధించి రూ.5 కోట్లు వచ్చాయని, ఎల్ఆర్ఎస్ లో ఇంకా 17 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉండగా వాటికి సంబంధించిన నిధులకు కూడా మున్సిపాలిటీకి వస్తాయని చెప్పారు. 2వ వార్డు పరిధిలోని కావేరమ్మపేటలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద డ్రైనేజీ సమస్యను తీర్చడానికి ముడా నిధులను కేటాయి స్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది తాను కొట్లాడి ముడా నుంచి కూడా జడ్చర్లకు రూ.10 కోట్ల నిధులను తీసుకొచ్చానని తెలిపారు. వీటిలో కూడా రూ.2 కోట్లు జడ్చర్ల మున్సిపాలిటీకి కేటాయించామని తెలిపారు. మిగిలిన నిధులను గ్రామీణ



ప్రాంతాలకు ఇచ్చామన్నారు. అయితే గతంలో ఎమ్మెల్యేగా ఉన్న లక్ష్మారెడ్డి జడ్చర్లకు ముడా నుంచి రూ.30 కోట్లు రావాల్సి ఉండగా అసెంబ్లీ ఎన్నికలకు 2 నెలల ముందు ఆ నిధులన్నింటినీ మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి వాడుకోవచ్చునంటూ సంతకం చేసి జడ్చర్లకు అన్యాయం చేసారని అనిరుధ్ రెడ్డి పునరుద్ఘాటించారు. మొత్తం మీద జడ్చర్ల పట్టణాభివృద్ధి కోసం రాబోయే ఏడాది కాలంలో రూ.100 కోట్ల నిధులను తీసుకొస్తామని ప్రకటించారు. ఈ నిధులను పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. ఒక ఏడాది లోపుగా ఈ నిధులను తీసుకొచ్చి జడ్చర్లలో అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. టీయూ ఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన పనుల్లో ప్రస్తుతం పనులు పెద్దగా కేటాయించని అన్ని వార్డులకు కూడా నిధులను కేటాయించి, అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తామని హామీ ఇచ్చారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. రాజకీయాలు చేయడం తన అభిమతం కాదని, తప్పును తప్పంటానని, అభివృద్ధి కోసం ఎవరితోనైనా కొట్లాడుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్, శ్రీరామ్ నగర్, పాతబజారు, కల్వకుర్తి రోడ్డు, ఇంది రానగర్ కాలనీ, కావేరమ్మ పేట, నేషనల్ హైవే, విజయనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జడ్చర్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

రేపు ఉద్యోగ మేళా

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), లో టీఎస్‌కేసీ సౌజన్యంతో ఐసీఐసీఐ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 11న (శుక్రవారం) ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రొఫెసర్. వీ. రాజేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేలకు ఏదైనా లిడిగ్రీ కలిగి ఉండాలి. 26 సంవత్సరాల వయోపరిమితి ఉన్నవారు , డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులుగా పేర్కొ న్నారు. ఆసక్తి గల అభ్యర్థులు శుక్రవారం ఉదయం 09:30 గంటలలోపు రెజ్యూం , ఆకాడమిక్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో హాజరుకావాలని పేర్కొన్నారు. యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు , టీఎస్ కే సీ మెంటర్ పీ.స్వరూప తెలిపారు.

17న నీట్ మాక్ టెస్ట్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జాతీయస్థాయిలో మెడికల్ కళాశాలలలో ప్రవేశాల కోసం మే 4 వ తేదీ జరిగే నీట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి విజయం సాధించడానికి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు నీట్ మాక్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 9133005544 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.

పోలీస్ బందోబస్తు మధ్య డబ్బాల తొలగింపు



నవతెలంగాణ - మిడ్జిల్

మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం ఎదుట అనుమతులు లేకుండా డబ్బాలు ఏర్పాటు చేసుకోవడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు..బుధవారం తెల్లవారుజామున జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి ఆధ్వర్యంలో భారీ క్రేన్‌తో అనుమతులు లేని డబ్బా లను తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అనుమతిలేని డబ్బాలను తొలగించాలని అధికారులు ఎన్నిసార్లు చెప్పిన డబ్బాల యజమానులు పట్టించుకోకపోవడంతో నోటీసులు జారీ చేసి అనుమతి లేని డబ్బాలను తొలగించినట్లు తహసీల్దార్ రాజు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుట డబ్బాలు ఏర్పాటు చేయ రాదని తెలిపారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు పోలీసుల పహరా మధ్య డబ్బాలను తొలగించారు. కొంతమంది దళారులు డబ్బాలు ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజల తోటి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో ఎంతోమంది ఇలా చేసిన అధికారులు పట్టించుకోలేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పేద ప్రజల నుంచి దరఖాస్తుల పారాలకు అధిక డబ్బులు వసులు చేస్తున్న డబ్బాల యజమానులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ- గండీడ్

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైన ఘటన బుధవారం మండలంలోని చిన్న వార్వాల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బింగి బాలమ్మ భర్త హన్మయ్య ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బోర్డు లో ఒకసారిగా మంటలంటుకున్నాయి. దీంతో విద్యుత్ తీగలన్ని కాలిపోయాయి. ఇంట్లోని వస్తువులు, దుస్తులు సైతం కాలి బుడిదయ్యాయి. బండల ఇల్లు కావడంతో ఇంటి వాసాలు కాలిపోయాయి. ఘటనాస్థలాన్ని ఆర్ఐ యాసిన్ రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించి, వివరాలు సేకరించారు. ఆస్తి నష్టాన్ని ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మహనీయుల జయంతిలను జరుపుకోవాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను గ్రామ గ్రామాన నిర్వహించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య కోరారు. బుధవారం జడ్చర్ల మండల కేవీపీఎస్ కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన అంబేద్కర్ కళాభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుంచి 14 వరకు మహనీయుల జయంతి సందర్భంగా గ్రామాలలో కుల వివక్షత అంటరానితనంపై సర్వేలు నిర్వహించి కుల వివక్షత కొనసాగుతున్న గ్రామాలలో ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి సందర్భంగా దండలేసి దండం పెట్టడం కాకుండా పూలే అంబేద్కర్ ఆశయాల కోసం, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలో నేటికీ గ్రామాల్లో ఏదో ఒక రూపంలో కుల వివక్షత అంటరానితనం కొనసాగుతుందని, వాటిని రూపుమాపడానికి ప్రతి నెల నిర్వహించే సివిల్ రైట్స్ డే తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని అన్నారు. పూలే , అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం మూడు నియోజకవర్గాలలో, అంటరానితం కొనసాగుతున్న గ్రామాలలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో కేవీపీఎస్ ఆధ్వర్యంలో దళితులను



సమీకరించి, ప్రతిఘటన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. జిల్లా యంత్రాంగం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అమ్మలు జరిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో దళితులపై జరిగిన దాడులు హత్యలు అత్యాచారలకు గురైన బాధితులకు ఆర్థిక సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. బాధితులకు 45 రోజులు ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం రెండు మూడు సంవత్సరాలు అయినా అందడం లేదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, మండల నాయకులు సత్యం,నాగయ్య, రమేష్,నర్సింలు,పాండు తదితరులు పాల్గొన్నారు

టీఆర్ఎస్ రజతోత్సవ మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వరంగల్ జిల్లాలో ఈ నెల 27న జరిగే టీఆర్ఎస్ రజతోత్సవ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. బుధవారం స్థానిక న్యూటౌన్‌లోని పార్టీ కార్యాలయంలో జరి గిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ.. తెచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో రాష్టాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ నెల 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు,

కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్,



మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సాయిలు యాదవ్, గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, శ్రీకాంత్ రెడ్డి, శరత్, జావేద్ బైగ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఏసీడీపీఓ ఝాన్సీలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలని అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ బాలేశ్వరమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, కమల, సుగుణబాయ్, ఎల్లమ్మ, సువర్ణ, మహేశ్వరి, ఆయాలు రాధమ్మ, నీరజ, చెన్నమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తగా ఈవీఎం గోదాం పరిరక్షణ : కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలోని ఈవీఎంల గోదాం పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవీఎం గోదాం నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. నిరంతరం నిఘాకు ఎంతమంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాండు నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల సేకరణలో సిబ్బంది పనితీరు భేష్

• మున్సిపల్ ప్రత్యేకాధికారి ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలులో సిబ్బంది మెరుగైన పనితీరు కనబరిచారని కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించి , ఇదే వరవడిని కొన సాగిస్తూ ప్రతినెలా టార్గెట్‌కు మించి పనిచేయాలని సూచించారు. కలెక్టర్ బుధవారం ఇంటి పన్నుల వసూలు చేస్తున్న అధికారుల తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 లో ఆస్తి పన్నులు రూ.కోటికి పైగా అదనంగా వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచా రని, అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యంలో 50.78 శాతం సాధించగలిగారన్నారు. నల్ల పన్ను 2023-24లో రూ. 35.63 లక్షలు వసూలు కాగా, 2024-25 లో రూ.1.27 కోట్లు వసూళ్లు చేసి, మొండి బకాయిలను రాబట్టారని మున్సిపల్ కమిషనర్ వివరించారు. సెల్ఫ్ అసెస్మెంట్లు, ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, తై బజార్ వేలం, దుకాణాల అద్దెలు, భవన అనుమతులు, మొత్తం రూ. 11.29 కోట్ల వసూలు చేసి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చారన్నారు.

తేమ శాతం వస్తే ధాన్యం కొనుగోలు చేయాల్సిందే

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం వెల్టూర్లో ఉన్న ఏఎంసి ధాన్యం గోడౌన్ పరిశీలించారు. ధాన్యం స్టోర్ చేయడానికి కావాల్సిన పరిస్థితులపై ఆరా తీశారు. ఆయన వెంట సివిల్ సప్లై డీఎం జగన్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పీపిసి ల ఇంచార్జీలు ఉన్నారు.

అక్రమాలపై విచారణ చేపట్టండి



నవతెలంగాణ -వనపర్తి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా ప్రాజెక్టు మేనేజరు భాష్యా నాయక్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మాట్లాడుతూ భాష్యానాయక్ పై మహిళా సంఘాలు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఒక్కో కొనుగోలు కేంద్రం నుంచి రూ.5,000ల చొప్పున, సంవత్సరానికి రూ.10 లక్షలు వసూలు చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. దీంతోపాటు మహిళా సంఘాల్లో పనిచేస్తున్న బుక్ కీపర్లు, సీసీలు కూడా బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఆయనపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్‌కుమార్‌రెడ్డి, బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, గద్దం శేఖర్, రామన్ గౌడ్, రాందాస్ నాయక్, రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ- వనపర్తి

ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండా ఎగుర వేశారు. అనంతరం శ్రీకాంత్ సంగాకర మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఉందన్నారు. ఎన్ఎస్‌యుఐలో పని చేసే ప్రతి ఒక్కరూ విద్యారంగ సమస్యలు, నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ కౌన్సిలర్లు, ఎన్ఎస్‌యుఐ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాదుడు



• గ్యాస్ సిలిండర్ ధర పెంపుతో పేద, మధ్య తరగతి ప్రజలపై భారం

• పెంచిన ధర తగ్గించాలని ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల ఉమ్మడి మండలంలో దీపం పథకం, జనరల్ గ్యాస్ కనెక్షన్లు ఇండియన్ గ్యాస్ సుమారు 10,000, భారత్ గ్యాస్ 8,000 కనెక్షన్లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం మరోసారి సిలిండర్‌పై రూ.50 పెంచడంతో మండల వ్యాప్తంగా రూ.9 లక్షల భారం పడనుంది. ఇప్పటికే నిత్యవసర ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్న పేద,మధ్య తరగతి ప్రజలుపై పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధర పెంపుతో మరింత భారం పడిందని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.855 ధర ఉన్న సిలిండర్ రూ.905కు చేరింది. దీనికి తోడు గ్యాస్ ఏజెన్సీల నుండి వివిధ గ్రామాలకు ఆటోల ద్వారా సిలిండర్లు సరఫరా చేస్తూ అదనంగా రూ.150 నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నారని దీంతో సిలిండర్ ధర రూ.1,100 నుంచి 1,200 అవుతోందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ.500కే సిలిండర్ అందజేస్తున్నా చాలా మందికి పథకం వర్తించక పోవడంతో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. దీంతో వారికి గ్యాస్ భారం తప్పేలా లేదంటున్నారు. ఇదివరకు వంట గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం కేవలం సాధారణ గ్యాస్ కనెక్షన్ దారులకు మాత్రమే పరిమితం చేసేది. ఇప్పుడు పెంచిన ధర ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులకు కూడా వర్తించనున్నట్లు సమాచారం.

కేంద్ర ప్రభుత్వం ఇంతకు ముందు నిరుపేదలకు రూ.300 సబ్సిడీ ఇచ్చేది అది ఎత్తేసి కేవలం రూ.47 సబ్సిడీ ఇస్తోందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. సబ్సిడీ తగ్గించి రూ.50 పెంచడంపై మహిళలు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పేదలపై అదనపు భారం



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచి పేదలపై అదనపు భారం వేసింది. గ్యాస్ సబ్సిడీని తగ్గించి ధరలు పెంచుతుండడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడతాయి. పెంచిన ధరలు తగ్గించాలి.

- బత్తుల మంజుల, గృహిణి, వీపనగండ్ల

సామాన్యులపై పెనుబారం



గతంలో వంట గ్యాస్‌కు సబ్సిడీ ఇచ్చేది. సబ్సిడీని ఎత్తివేసింది. నిత్యవసర ధరలు రోజుకు పెరుగుతున్నాయి. మళ్లీ సిలిండర్ ధరలు పెంచడం వ్యవసాయ కూలీలకు , పేదలకు, సామాన్యులపై తీవ్ర భారం పడనున్నది.

- మాధురి కిరణ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ

సబ్సిడీ పెంచాలి



గతంలో గ్యాస్ సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ వచ్చేది కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సిలిండర్ పై సబ్సిడీ తగ్గించి కేవలం రూ. 47 వేస్తోంది. పెంచిన ధరలకు అనుగుణంగా సబ్సిడీ కూడా పెంచాలి.

- చిట్టెమ్మ, గృహిణి, బొల్లారం

పెంచిన ధరలు తగ్గించాలి



మోదీ ప్రభుత్వం మళ్లీ సిలిండర్ ధరలు పెంచి పేదలపై భారం మోపుతుంది. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, నిత్య వసర సరుకులు ధరలు పెరగడం వల్ల సామాన్య కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి.

- రాణి, ఐద్వా జిల్లా నాయకురాలు

పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జబ్బార్



పాన్‌గల్‌లో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-పాన్‌గల్

కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి.జబ్బార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలంటూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పాన్‌గల్ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బార్‌తో పాటు మండల కార్యదర్శి ఎం.బాల్యా నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై రూ.50 పెంచడంతో ప్రజలపై భారం పడుతుందన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. నిత్యవసర ధరలను అదుపు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. పేద ప్రజలకు రైతులకు రాయితీ తగ్గిస్తూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు కనిపిస్తుందన్నారు. సిలిండర్ ధరలను తగ్గించాలని లేకుంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు భగత్ సూర్యవంశం రాము, భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సిలిండర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుంచి పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వల్ల ప్రజలపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ నిత్యవసర ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్న ప్రజలపై మళ్లీ ధరలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాల్సింది పోయి మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై బారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన ధరలను తగ్గించేంత వరకు సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు నిరంజన్ ఆశన్న నాయకులు వెంకటేశ్వర గౌడ్, నక్క ఆంజనేయులు భాస్కర్, నవీన్, కేశవులు, నరసింహ, శివుడు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

ఆత్మకూరు: అమరచింత మండల కేంద్రంలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జిఎస్.గోపి, మండల నాయకులు బి.వెంకటేష్ అజయ్, రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినా బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్‌పై 50రూపాయలు పెంచడం దారుణమన్నారు. మోదీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని, దీనికోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ, పేదలపై భారం మోపుతోందన్నారు. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బి. విష్ణు, శ్యాంసుందర్, బుచ్చన్న, డి.శ్రీను, కురువ రామ్, వెంకటేష్ , రాము తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో..



వీపనగండ్లలో..

ప్రాథమిక హక్కులు ఒక వరం

• సీనియర్ సివిల్ జడ్జి రజని



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రజని

నవతెలంగాణ- వనపర్తి

ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన ఒక వరమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని బాలుర వసతి గృహాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటు నుండి ఎలా బయటపడాలో సూచించే రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థచే రూపొందించబడిన లఘు చిత్రాలను విద్యార్థులకు చూపించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం.రఘు వసతి గృహ సిబ్బంది, సత్యనారాయణ, శివశంకర్ విద్యార్థులు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

• ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ -మదనాపురం

రైతుల పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు సన్న వడ్లను పండిస్తే ప్రజలకు కూడా సన్న బియ్యం పంపిణీ సులువుగా ఉంటుందన్నారు. దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని గుర్తు చేశారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల నాగన్న, కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు ఈట మహేందర్, డీలర్ లక్ష్మీకాంత్ రెడ్డి,ఐకెపి మహిళా సమాఖ్య అధికారులు,మండల,గ్రామ నాయకులు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎంపీటీసీల పోరం జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటేష్



సంగినేనిపల్లిలో..



తెల్లరాళ్లపల్లి తండాలో..

నవతెలంగాణ- వీపనగండ్ల

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీటీసీల పోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇందాకంటి వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మాజీ సర్పంచ్ మౌలాలి, విజయ భాస్కర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మీ సాల మోహన్, ధనుంజయుడు ,చిన్నారెడ్డి, కురుమయ్య గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు పి, మోహన్ నాయుడు, గ్రామస్తులు రామచంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్: మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ మహిళా సమైక్య అధ్యక్షురాలు చిట్టెమ్మ, డీలర్ చంద్రకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఇస్తోందన్నారు. కార్యక్ర మంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలయ్య నాయక్ మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు, నాయకులు కే రాముడు, శేషన్న తదితరులు పాల్గొన్నారు. పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.

పేదలకు వరం లాంటిది

వీపనగండ్ల: సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇందాకంటి వెంకటేష్ అన్నారు. మండల పరిధి లోని సంగినేనిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయం ఇది చెక్కులను ఆయన మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉడతల లక్ష్మయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులు మీసాల మోహన్, చిన్నారెడ్డి, ధనంజయుడు, నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు పి.మోహన్‌నాయుడు, తదిత రులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ రజోత్సవ సభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ -వీపనగండ్ల

వరంగల్‌లో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ మండల నాయకుడు ఎండి.సర్దార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 27న వరంగల్ పట్టణంలో ఎల్ కుర్తి ఎక్స్ రోడ్ బీఆర్ఎస్ 25వ రజోత్సవం సందర్భంగా బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హాజరవుతున్నారని మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి : ఎస్సై



నవతెలంగాణ - తెలకపల్లి

ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని స్థానిక ఎస్సై బి.నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, ఏవో సందీప్ కుమార్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేఎల్‌ఆర్ గార్డెన్స్‌లో సీఎల్‌ఆర్ విద్యాసంస్థ మాజీ డైరెక్టర్ ఉంద్యాల నరేందర్ రెడ్డి స్మారకార్థం నిర్వహించిన మండల స్థాయి బ్యాట్మెంటల్ పోటీల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వాహకులు రాజ మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వి.రాజ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుఖ జీవన్ రెడ్డి, సి.మురళీధర్ రెడ్డి, సుందర్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, ఎం.అశోక్, శ్రీధర్ రెడ్డి, బి.సత్యనారాయణ, ప్రణవ్ కుమార్ రెడ్డి, వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరికి నిధులు మంజూరు



నవతెలంగాణ-చారకొండ

మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5లక్షలు ఎమ్మెల్యే వంశీకృష్ణ మంజూరు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలకు ప్రహరీ కూడా లేక విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యేవారు. ఎన్నికల సమయంలో పాఠశాల యొక్క ప్రహరీ గోడ సమస్యను ఎమ్మెల్యేకు తెలిపాం. అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భయ విమోచన కరపత్ర విడుదల



నవతెలంగాణ - తిమ్మాజిపేట

భయ విమోచన కరపత్రం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో పవిత్ర మాసంగా ఎంచబడిన మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు మహనీయుల వర్ధంతి, జయంతుల కార్యక్రమాన్ని పునస్కరించుకొని భీమ్ దీక్ష మార్చి15న నేలకొండపల్లి ఖమ్మం జిల్లాలో ప్రారంభించి ఏప్రిల్ 14న తలకొండపల్లి రంగారెడ్డి జిల్లాలో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వేరోస్ నెట్వర్క్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తోపాటు జస్వత్ సింగ్ పాల్గొంటారని తెలిపారు. ఈ మాసంలో స్వేరో అనే ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకొనుట కోసం వ్యాయామం పుస్తక అంకుటిత దీక్షతో మనుషులోపల భయం అనే పదానికి స్వేరో అనే వర్ణమాలల నుంచి పుట్టిన పదమే భయ విమోచన కలిగించుట కొరకే భీమ్ దీక్ష అన్నారు. స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో జరిగే గొప్ప పండగకి కులమత వర్గ బేద ప్రాంతాలకు సంబంధం లేకుండా తరలివచ్చి తమ భయాలను విమోచన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శివప్రసాద్, సలహాదారులు జోగు ప్రదీప్, లక్ష్మయ్య, కొత్త వెంకటేష్, గిద్ద వెంకటేష్, కాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసంపై సమావేశం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తాడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్టీ కార్పొరేషన్ డిటిడిఓ ఫిరంగి గారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, గ్రామాల యువకులకు ఎంపీడీవో ఏ ఆంజనేయులు అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 50వేల రూపాయలు నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పథకం కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేసిందని నిరుద్యోగులు, యువకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈనెల 14 వరకు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రానికి చెందిన పోలే భారతమ్మ(60), మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన ఊరుకొండ రాములమ్మ(50), జగబోయినపల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ రామ్ రెడ్డి(55)లు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అయా గ్రామాల స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తనవంతుగా ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున రూ.15వేలు అందజేశారు. భారతమ్మ కుటుంబానికి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు పోలే గణేష్, జై భీమ్ యూత్ అధ్యక్షుడు పోలే భాస్కర్, మాజీ డిప్యూటీ సర్పంచ్ కంఠం యాదయ్య, హనుమాన్ గుడి మెంబర్ విజేందర్, మాజీ వార్డ్ మెంబర్ రఫీక్, బండి శ్రీకాంత్, ఖాజా, ప్రశాంత్, పోలే అంజి, దార జంగయ్య ఉన్నారు.

'చదువు పట్ల విద్యార్థినీల సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలి'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

చదువుపట్ల విద్యార్థినీల సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్‌ను పరిశీలిం చారు. మెనూ అమలుపట్ల విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పట్ల, విద్యా బోధనలో ఎక్కడ రాజీ పడకూడదని, వంటకు ఉపయోగించే నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రతను పాటించాలని, కూరగాయలను ఎప్పటికప్పుడు తెప్పించాలని, కుళ్ళిన కూరగాయలను వాడకూడదని, నీరు నిలువ ఉండే నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, శుభ్రం చేసిన తేదీని ట్యాంకు మీద వ్రాసి ఉంచాలని ఆదేశించారు. పరిశుభ్రతలో, మెనూ ప్రకారం ఎలాంటి అవకతవకలు జరిగిన సహించలేదని సిబ్బందికి ఆయన హెచ్చరించారు. ప్రారంభమైన ఎస్ఏ-2 పరీక్షల్లో పాల్గొంటున్న విద్యార్థులను సబ్జెక్టుల వారీగా విద్యార్థినీల సామర్థ్యాన్ని ప్రశ్నా జవాబుల ద్వారా రాబట్టారు. డీఈఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ప్రత్యేక అధికారి శ్రీలత ఉన్నారు.

పెంచిన ధరలను తగ్గించాలి : సీపీఐ(ఎం)


నాగర్‌కర్నూల్‌లో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ బస్టాండ్ సెంటర్‌లో కట్టెల పొయ్యి, సిలిండర్ పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు 2024 నుంచి తగ్గాయని, ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని, కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరలపై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని, ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళల ఆర్థిక ప్రయోజనాల గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి పెట్టుకొని వంట చేసుకుని పరిస్థితి కల్పిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, పొదిల రామయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, సీపీఐ(ఎం) నాయకులు నరసింహ, వెంకటేష్, మల్లికార్జున్, రవి, కృష్ణయ్య, సలీం, వెంకటస్వామి పాల్గొన్నారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.కేశవ గౌడ్, వార్ల వెంకటయ్య, జిల్లా సమితి సభ్యులు శంకర్ గౌడ్, బిజ్జ శ్రీనివాసులు, మారేడు శివశంకర్, తిమాజీ, పెట్ల ఖాజా, ఏఐవైఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సుమల, శివకృష్ణ, శీను, బాలపీరు పాల్గొన్నారు.


పెంట్లవెల్లి..

కల్వకుర్తి టౌన్ : నిత్యవసర వస్తువుల ధరలు నియంతిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల వస్తువులపై ధరలు విపరీతంగా పెంచిందని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు 130.5 శాతం పెంచటంతో పాటు సబ్సిడీని ఎత్తివేసిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం నిరసన చేపట్టారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గురిజాల, పరిశ్రమలు నాయకులు చిలుక బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మార్చాల, మాజీ ఎంపీటీసీ కడల సంతోషి మల్లేష్, కల్వకుర్తి పార్టీ జనరల్ సెక్రటరీ డొక్కు లింగమయ్య, నాయకులు కే.శ్రీను, జంగయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.


వంగూరు..

వంగూరు : మండల కేంద్రంలోని బ్యాంకు చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.బాలస్వామి, సీఐటీయూ మండల కార్యదర్శి బి.శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మీసాల వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు బండపల్లి సురేష్, భీమయ్య, బాలస్వామి, రైతులు దొడ్ల పెదరాములు నరేష్, ప్రేమ్ కుమార్, అక్కి గెలవయ్య తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా మంగళవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయావరణంలో గ్యాస్ సిలిండర్‌లతో నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు తిమ్మస్వామి, శ్రీరాములు, మధు, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, గుండమ్మ, గోవిందమ్మ, దేవమ్మ, ఎంకమ్మ, చెన్నమ్మ పద్మ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ రూ.50, పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ సుంకం రూపాయలు 2 పెంచడాన్ని నిరసిస్తూ ప్లకార్డులతో పోచమ్మ చౌరస్తాలో మండల కార్యదర్శి చింతల నాగరాజు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో సి.అరుణ, జ్యోతి, లక్ష్మమ్మ రాధా, అలివేల పాల్గొన్నారు.


ఉప్పునుంతల..

ఆధునిక విద్యా ప్రమాణాలతో ముందుకెళ్లాలి

- హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాల కిష్టారెడ్డి

నవతెలంగాణ - తెలకపల్లి

విద్యార్థులు ఆధునిక విద్యా ప్రమాణాలతో ముందుకెళ్లాలని, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల ఏర్పాటు కోసం అన్ని రకాలుగా తమ వంతు సహకారం అందిస్తామని తెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాల కిష్టారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలోని సీఎల్‌ఆర్ విద్యాసంస్థలో యువత ఉపాధి కోసం సంబంధించిన స్కిన్ డెవలప్‌మెంట్ కోర్సులు ఏర్పాటు కోసం ఇక్కడి వాతావరణ పరిస్థితులు, అవసరమైన వసతులను హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాల కిష్టారెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాతావత్ సంతోష్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు బీఈడీ విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. స్కిల్ డెవలప్‌మెంట్, స్వయం ఉపాధి లాంటి కోర్సుల ఏర్పాటు కోసం ఇక్కడి పరిస్థితులను గమనించారు.అనంతరం సీఎల్‌ఆర్ విద్యా సంస్థ సభ్యులు హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్‌ని, జిల్లా కలెక్టర్‌ని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ స్ట్రాటిక్ కన్సల్ట్ కన్సల్టెంట్ టీవీ శివరావు, ఓహెచ్‌డీ చైర్మన్లు రాధాకృష్ణ, అడ్వైజర్ టు చైర్మన్ డాక్టర్ కామరాజు, మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ జాకిర్ అలీ, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, సీఎల్‌ఆర్ విద్యాసంస్థ అడ్వైజర్ కే.లక్ష్మారెడ్డి, సీఎల్‌ఆర్ విద్యాసంస్థ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు ఎం.పర్వత్ రెడ్డి, జి.రాజేందర్ రెడ్డి, సి.మురళీధర్ రెడ్డి, కే.రఘురాం రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలను సందర్శన..

తిమ్మాజీపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి మంగళవారం సందర్శించారు. హైదరాబాద్ నుంచి నాగర్‌కర్నూల్ వెళ్తున్న ఆయన, మార్గమధ్యంలో తిమ్మాజీపేటలో ఆగి పాఠశాల స్థితి గతులను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు, తరగతి గదులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను, గత పరీక్షల్లో ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ శెట్టి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.





బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే బీరం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతునరని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధ్యం కానటువంటి హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మోసం చేసిందని, రానున్న ఎన్నికలలో ప్రజల ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని వారన్నారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగేటటువంటి బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పెంట్లవెల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశులు, నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ రామారావు, మాజీ జడ్పీటీసీ చిట్టెమ్మ సురేంద్ర గౌడ్, జటప్రోలు మాజీ సర్పంచ్ ఎస్కే కాజా, మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, వెంకటేష్, గోపురాజు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్టాపన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల పరిధిలోని తుర్కదిన్నె గ్రామంలో ఘనంగా బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు చలపతిరావు, పోడేండ్ల సురేష్ యాదవ్, చామంతి రాజు, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జగన్మోహన్, కురుమయ్య, నరసింహ నాయక్, లిటిల్ సోల్జర్స్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా కొనసాగుతున్న 'పది' మూల్యాంకనం

- 32.63 శాతం పూర్తి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతుందని, నేటి వరకు 32.63 శాతం ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి మూల్యాంకన ప్రక్రియలు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గదుల్లో జరుగుతున్న



మూల్యాంకనం ప్రక్రియను ఆయన పరిశీలించి అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను, అత్యంత పరిస్థితిలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సకు సంబంధించిన మందులను ఆయన పరిశీలించారు. బుధవారం మూల్యాంకనం మూడో రోజుకు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 6,761, హిందీ 6,089, ఇంగ్లీష్ 4,144, లెక్కలు 7,175, ఫిజికల్ సైన్స్ 8,331, బయోసైన్స్ 5,098, సోషల్ 5,908 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డీఈఓ తెలిపారు. బుధవారం వరకు మొత్తం 43,898 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు. అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకనం ప్రక్రియను సజావుగా జిల్లాలో సజావుగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఏసీ రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, యాదగిరి కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతాదేవి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే భవిష్యతు పోరాట లక్ష్యం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల సవాస్ గౌడ్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్రంలో, రాష్ట్రాల్లో బహుజనుల రాజ్యాధికారమే భవిష్యత్తు పోరాట లక్ష్యంగా ముందుకు సాగుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల సవాస్ గౌడ్ అన్నారు. బిజినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాని బీసీ సంఘం నాయకులు గంగనమోని కిరణ్, నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్, దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకుడు మంగి విజయ్‌లతో కలిసి ఆవిష్కరించారు. పూలే విగ్రహా ఆవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయ్యే చట్టసభల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఆయా పార్టీలు సీట్లు కేటాయించకపోతే అన్ని స్థానాల్లో బహుజనులు పోటీలో ఉండి గెలిచి సత్తా చాటాలన్నారు. రాజ్యాధికారం సాధిస్తేనే మన బతుకులు మార్చుకునే చట్టాలు చేసుకుంటామన్నారు. బీసీ నినాదం ముప్పై ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని, బీసీల్లో ఇంతటి చైతన్యం బిజినపల్లిలో చూస్తున్నానని, బహుజనుల ఐక్యత కోసం పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం వైస్ చాన్సలర్



ప్రొఫెసర్ డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ సిద్ధాతంతో పోరాటం చేస్తేనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు.సిద్ధాంతం రూపొందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాని ఆవిష్కరించుకోవడంతోనే ఆగిపోకుండా ఆయన చూపిన బాటలో సాగాలన్నారు. దేశంలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్కు గాంధీ, నెహ్రూల సిద్ధాతం, కవ న్యూనిస్టులకు మార్క్సిజం, బీజేపీకి హెడ్గేవార్, గోల్వాల్కర్ సిద్ధాంతాలు, బీఆర్ఎస్ కేసీఆర్ సిద్ధాంతకర్తగా మార్గదర్శకత వహించి పోరాటం చేయడంతోనే దేశ స్వాతంత్రం, కార్మికుల హక్కుల సాధన, హిందూ భావజాల వ్యాప్తి, ప్రత్యేక తెలంగాణ సాధ్యమయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఏకమై సిద్ధాంతపరంగా ముందుకు సాగితేనే లక్ష్యం చేరుకుంటామని దిశ నిర్దేశనం చేశారు. ముందుగా బహుజనులకు భూమిపై హక్కు, ఉద్యోగ



అవకాశాలు, రాజకీయ అవకాశాలు సాధిస్తేనే రాజ్యాధికారం బహుజనులకు వస్తుందన్నారు. 198ఏండ్ల క్రిత్తమే. బహుజనుల హక్కుల కోసం వెలుగెత్తి చాటిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిస్తే సమ సమాజ స్థాపన కల నెరవేరుతుందన్నారు. అంతకుముందు ప్రొఫెసర్లు డాక్టర్ పెట్నేటి మల్లికార్జున్, డాక్టర్ సాయిబాబా, బీసీ రాష్ట్ర నాయకుడు దిలీపాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్‌లు మాట్లాడారు. అంతకుముందు గిద్దె రాం నర్సయ్య రేలారే గంగ, జయప్రకాశ్, డప్పు లక్ష్మణ్, రాజు, విజయకాంత్ల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పూలే విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి 6వేల మందికి పైగా బహుజనులు హాజరయి విజయవంతం చేయడంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం గౌరవ అధ్యకుడు వెంకటస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, సత్యశీల సాగర్, రామన్ గౌడ్, రఘుబాబు, రాము నాయక్, గంగారం ఆశోక్, గోవిందు నాగరాజు, గంగనమోని తిరుపతయ్య, ఇండ్ల శ్రీను, తుమ్మల అల్లోజీ, దేషెట్టి రాజేష్, మల్లేష్ గౌడ్, పృధ్వీరాజు, సుదర్శన్, దామోదర్, కిషోర్, విజయ్, బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల-నారాయణపేట
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

నాసిరకం విత్తనాలతో .. రైతులు మోసపోకుండా చూడాలి

- ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా విధులు నిర్వహించాలి
- ఎస్పీ టీ. శ్రీనివాస రావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పంట పండించే ఏ రైతు నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు లపై ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా లోకి నకిలీ విత్తనాలు రావడం గానీ, వినియోగం కానీ జరగకుండా చూడాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పాటు రాష్ట్ర డీజీపీ రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీలతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా బుధవారంఎస్పీ జిల్లా పోలీస్ అధికా రులతో సమావేశం నిర్వహించి ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు, నేరాల నియంత్రణ, శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుంచి రవాణా కానీ జరగకుండా పూర్తిగా నియంత్రించాలని , అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని, అవసరం అయితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘాతో పాటు తనిఖీలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలపై ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన ఫిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చేయాలని, అలాగే టెక్నాలజీ వినియోగంను, పోలీస్ మాన్‌పవర్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. రైటర్స్, సీసీటీ ఎన్ఎస్ ,రిసెప్షన్, సీడీఓస్ కు వర్టికల్ వారీగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని అన్నారు. ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదం ను ఎస్‌హెచ్ఓ స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తం లో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చేయాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డులలో సీసీకెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పనిచేయని కెమెరాలను పునరుద్ధరించడం లేదా మార్పు చేయడం చేయాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియా లో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామలలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళల పై జరిగే నేరాలు, వేధింపులపై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్‌లు అడిన, ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహ రించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా ,విని యోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వై.మొగులయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐలు టంగుటూరి శ్రీను, రవి బాబు, టాటా బాబు , సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, ట్రైనీ ఎస్ఐలు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ శివారు సింగారం ఎక్స్‌రోడ్ వద్ద బీ.ఆర్.ఎస్. జిల్లా కార్యాలయంలో గురువారం జరగబోయే కార్యకర్తల సమావేశంలో నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు సుంకి రాజేందర్ రెడ్డి హాజరై 27 వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ బహిరంగసభకు సంబంధించిన దశదిశా నిర్దేశం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. గురువారం 10 గంటలకు సమావేశం ప్రారంభం కానుందని తెలిపారు. అనంతరం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజ్వారంలో పోషణ పక్షోత్సవాలు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని భిజ్వారం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన గర్భిణుల సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి పాల్గొని మాట్లాడారు. గర్భిణుల ఆరోగ్యంపై 1000 రోజుల ప్రాముఖ్యతపై గర్భిణుల్లో కచ్చితమైన బరువు పెరుగుదల, 2 సంవత్సరాల లోపు పిల్లల సంరక్షణ లపై ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు. పోషకాహారం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు లబ్దిదారులు పోషణ ట్రాకర్ బెనిఫిసరి మాడ్యూల్ పరిచయం చేస్తూ వివరించారు. "పోషణ పక్షం" కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ , హ్యాండ్ వాషింగ్ చేయించారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల బరువులు ఎత్తులు కొలిచారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి , ఏ ఎన్ ఎమ్ అజూబా, మెరి అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మీ. పార్వతి, అనంతమ్మ లక్ష్మీ , గర్భిణులు , చిన్నారులు , తల్లులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. మాజీ మంత్రి

నవతెలంగాణ - నవాబుపేట

మండల పరిధిలోని కూచుర్ గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు చిట్టె జంగయ్య కుమారుని పెళ్ళిలో పిట్టల పెద్దకృష్ణయ్య కుమారుని పెళ్ళిలో,కిందిగేరి నర్సింలు కుమారుని పెళ్ళిలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కూచుర్ బీఆరెస్ నాయకులు మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో టా చౌరస్తా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని విక్రయిం చాలన్నారు. ప్రభుత్వ బోనస్ సౌకర్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు వినీతమ్మ, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, సింగిల్విండో చైర్మన్ జి రాజేందర్ రెడ్డి, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి, గొల్ల కృష్ణయ్య, మోహన్ రెడ్డి, జీ. గోవర్ధన్, టేషన్ రఘు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్‌లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై రూ.50 లను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం తో సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని, ధరలు పెంచుకుంటూ పోతే వారి జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని అన్నారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని, నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.875గా ఉందని రోజుకు దాదాపు 1038 సిలిండర్‌లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో నెలకు జిల్లా ప్రజలపై అదనంగా రూ.1557000 భారం పడుతుందని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ , నాయకులు చందు, నరేష్, నంద, హరి, గోవింద్, పరుష, రాముడు, టి.నరేష్, ఆనంద్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం

- సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకురాలు జయలక్ష్మి



నవతెలంగాణ - నారాయణపేట

బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన కూడా ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకురాలు జయలక్ష్మి అన్నారు. బుధవారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామ భగత్ సింగ్ చౌరస్తాలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.400 ఉన్న సిలిండర్ ధరను రూ.1000 పెంచిన ఘనత కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. సిలిండర్, పెట్రోల్, బ్యాంకుల వడ్డీలు పెంచు కుంటూ పోతూ ఉన్న పాలకులు ఎవరైన ఉన్నారంట బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని అన్నారు. అదాని, అంబానీ, ముఖేష్ అంబానీలా రుణాలను మాఫీ చేస్తూ, సామాన్య ప్రజల నడ్డి విరుస్తూన్నారని అన్నారు. నిన్నటికి రూ.50లు సిలిండర్ ధర పెంచడంతో గ్రామాల్లో ఉంటున్న పేద మహిళల పరిస్థితి ఏమిటో బీజేపీ నాయకులు ఆలోచించాలని అన్నారు. ఉచితల పేరుతో మొదటికి మోసం చేసి తర్వాత అమాంతం ధరలను పెంచుకుంటా పోతున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంబడే తగ్గించాలని, లేకపోతే బీజేపి నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రజలే చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ నాయకులు హాజీ, భీమేష్ పాల్గొన్నారు.

అన్నీ కులాల ఆత్మగౌరవం బీఎస్పీతోనే సాధ్యం

- గౌడ కులస్థుల గుడి బహిష్కరణ దారుణం
- బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జీ వెంకటేష్ ముదిరాజ్



నవతెలంగాణ - ధన్వాడ

అన్నీ కులాల ఆత్మగౌరవం బీఎస్పీతోనే సాధ్యం అని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జీ ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం కుల,మత , లింగ పుట్టిన ప్రదేశం కారణాలుగా వివక్షతకు తావు లేదని అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎరుగట్ల మండలం తాడ్లరాంపూర్ గ్రామంలో గ్రామ కమిటీ అభివృద్ధి పెద్దలు గీత కార్మికులు కల్లు గీయాలంటే గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాలని నియమం పెట్టారని, గౌడ సోదరులు చెల్లించకపొగ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలో ఎవరూ కూడా కల్లు తాగరాదని తీర్మానం చేసి గౌడ సోదరులను బహిష్కరించడం సరికాదన్నారు. ఇతర గ్రామాల నుంచి ప్రజలు కల్లు తాగడానికి వచ్చేవారని, ఈ సమస్య ఇలా ఉండగానే శ్రీరామనవమి రోజు ప్రతీకారంగా వందల మంది ముందు గౌడ మహిళా సోదరులను గుడి నుంచి వెళ్లిపోవాలి మీరు వెళితేనే పూజ ప్రారంభం చేస్తామని చెప్పిన గ్రామ కమిటీ పెద్దలను, పూజారిని కఠినంగా శిక్షించాలన్నారు. వివక్ష ఎవరిపైన అయినా కూడా వివక్షనే కదా పంచాయతీరాజ్ చట్టంలోని ఏ ఆర్టికల్ ప్రకారం గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాలి.. మీ ఊరికి మీరే రాజ్యాంగం రాసు కుంటారా భారతదేశం మొత్తానికి ఒక రాజ్యాంగం ఉందని మర్చిపోయారా అని ప్రశ్నించారు. అధికారులు కళ్లు మూసుకొని నిద్రపోతున్నారా లేదా కోమాలో ఉన్నారా ఇలాంటి వారిని కఠినంగా తక్షణమే శిక్షించకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని బహుజన సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంఘటనను ఖండించిన వారు బహుజన్ సమాజ్ పార్టీ ధన్వాడ మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు , ధన్వాడ మండల అధ్యక్షులు కావాలి రవికుమార్ యాదవ్ , మైనారిటీ కన్వీనర్ మహమూద్, కంసాన్ పల్లి గ్రామ అధ్యక్షులు కురుమూర్తి పాల్గొన్నారు.

మాతాశిశు సంరక్షణ సేవలు వందశాతం అందించాలి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ



నవతెలంగాణ - నవాబుపేట

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు .అటెండెన్స్ రిజిష్టర్,టీకాల నిలువ, శీతలీకరణ స్థితిగతులను ఫార్మసిస్టు రాఘవేందర్‌ను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆస్పత్రిలో కాన్పులు ఓపి సేవలు, మిషన్ ఇంద్రధనస్సు సర్వే గురించి ఆరా తీశారు. తర్వాత అక్కడ నుంచి నవాబ్‌పేట్ ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. వాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలించి, పిల్లలందరికీ సకాలంలో ఇవ్వాల్సిన టీకాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కు మార్, ఫార్మసిస్ట్ రాఘు వేందర్ సూపర్‌వైజర్ రమేష్ ,ఎంపీహెచ్ఈఓ రాములు, పీహెచ్ఎన్ బాలమ్మ సిబ్బంది శ్రీనివాసులు, జయశీల, విజయ హెల్త్ అసిస్టెంట్‌లు శరభలింగం, శ్రీనివాసులు, స్థానిక ఏఎన్ఎం శారద , సువార్త కవిత, వాహబ్ , ఆశా వర్కర్లు లక్ష్మి, మాధవి, సరోజలు పాల్గొన్నారు.

అటహాసంగా విద్యార్థుల వీడ్కోలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో బుధవారం బీకాం, బి బి ఏ విద్యార్థుల వీడుకోల సమావేశం అటహాసంగా నిర్వహించినట్లు కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం పరీక్షల కంట్రోలర్ డాక్టర్ కే రాజ్ కుమార్ హాజరైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరం చేరుకునే అంతవరకు నిరంతరం ఏకాగ్రతతో చదివి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొండస్వామి అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

జాతీయ గ్రామీణ ఉపాధి మీ పథకంలో భాగంగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని పలు గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేని స్థానాల్లో 2018 నుంచి సీనియర్ మేట్‌ల ద్వారానే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు చేస్తున్నామని తమకు ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరుతూ మేట్‌ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో ధనుంజయగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ మెట్లు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కూలీలకు పనులు కల్పించడం. జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకంలో చేసే పనులన్నీ సీనియర్ మేట్లు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. సీనియర్ మేట్లకు ఫీల్డ్ అసిస్టెంట్‌లాగా నియమించే విధంగా చూడాలని ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెట్లు భీమ్ శంకర్, ఎండి.ఇస్మాయిల్, రామ్, అంజి, శ్రీనివాస్, నరసింహ, రాజు, సీతారాం నా యక్, జగదీష్, కృష్ణ, గుశంత్ గౌడ్, నరహరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ


మల్దకల్‌లో..


ధరూర్‌లో..

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం జరిగిన హరికృష్ణ, భవ్యశ్రీ, యూ. రామకృష్ణ అనితల వివాహ వేడుకల్లో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, సద్దనోముపల్లి గోపాల్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, పాతపాలెం ఆనంద్ గౌడ్, ఆంజనేయులు, ఓబులోనిపల్లి పరుశరాముడు, ఉప్పరి అశోక్, గణేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం దరూర్ మండలం మార్లబీడు బూరెడ్డిపల్లి వామన్ పల్లి కేటి దొడ్డి మండలం ఉమ్మిత్యాల ముసల్‌దొడ్డి గద్వాల మండలం వెంకంపేట గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సుభాన్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీరాములు, సత్యన్న, కురుమన్న, మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,తెలుగు తాయప్ప, గోకారప్ప, వామన్ పల్లి గోవిందు, తిరుమల్ రెడ్డి వెంకటేష్, ప్రీతం, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో సమగ్ర శిక్ష



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ప్రాథమిక కోన్నత పాఠశాలల నుంచి ఆరవ తరగతి, ఏడవ తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఆర్ట్ క్రాఫ్ట్ , కుట్లు, అల్లికలు , డిజైన్స్ పిల్లలకు చూపించారు. ఈ ట్విన్నింగ్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం మండ లంలోని ప్రతి గ్రామంలో స్కూల్ వాతావరణం, మౌలిక వసతులు, పిల్లలు ఎవరూ కూడా బడి మానకుండా 18 సంవత్సరాల వరకు పాఠశాల, కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలు లేని ఆరవ తరగతి, ఏడవ తరగతి విద్యార్థులు వివిధ పాఠశాలల్లో చేరాలని విద్యార్థులకు సూచించారు. ఇందువాసి పాఠశాలలోని అన్ని వసతులు, ప్రతి తరగతికి తరగతి గదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఇందువాసి పాఠశాల ఉపాధ్యాయ బృందం , అంతంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన



నవతెలంగాణ - దామరగిద్ద

దామరగిద్ద మండలం సజనా పూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతి ష్టాపన, హనుమాన్ గుడి ముందు ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు విచ్చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ రాజ్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజలు డప్పు వాయి ద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి గ్రామ ప్రజల మేరకు భీష్మరాజ్ ఫౌండేషన్ ద్వారా రూ.1,35,000లు అందజేశారు. ధ్వజస్తంభానికి ఆహ్వానానికి నన్ను ఆహ్వానించినందుకు మీకందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాణిక్యప్ప, కనుకప్పనర్సప్ప, వెంకటేష్ మధుసూదన్ రెడ్డి, హనుమంతు, గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.